# యేసు మరణము జయించి లేచెన? 1

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు ఒక ప్రత్యేక చర్చకు మిమ్ములను ఆహ్వానిస్తున్నాను ఇక్కడ మన మధ్యలో ప్రపంచ ప్రఖ్యాత తాత్విక నాస్తికుడైన డా. ఆంటోని ఫ్లూ, ఈయన మునుపు ఆక్సఫర్డ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుడు, మరియు మరొకరు క్రైస్తవ తాత్వికుడు మరియు చరిత్రకారుడైన డా. గేరి హబర్మాస్, ప్రస్తుతము లిబర్టీ విశ్వవిద్యాలయములో తాత్విక భాగమునకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. నేటి వారి చర్చనీయాంశము యేసు మరణమును జయించి లేచినాడా?

**డా. ఆంటోని ఫ్లూ:** ఒక అద్భుతమైన ఆశ్చర్యక్రియ చూసిన నావనై వాడికి ఇక్కడ ఒక తప్పిదము జరిగిందనుకొంటా చాదస్తమే అవుతుంది. ఆశ్చర్యక్రియ జరిగినదని నేను ప్రేప్రేపించబడిననూ అది నిజముగా దృశ్యనాత్మకముగా జరగ నవసరమున్నది.

**డా. గేరి హెబెర్మాస్:** ఒకేఒక అతిముఖ్యమైన నిజమేమంటే శిష్యులు విశ్వాసముంచిన వారి అనుభవములు పునరుతానుడైన యేసును చూచుటవలన వచ్చినవి.

"శిష్యులు విశ్వసిస్తున్న వారి అనుభవములు పునరుత్థానుడైన యేసును ప్రత్యేక్షముగా చూచుట వలన కలిగినవి". మంచిది, కశ్చితముగా, మీరు వాటిని సాధారణ దృష్టితో చూస్తున్నారు. కనుక అదెలా జరిరిగిందనే మీ సిద్ధాంతాన్ని చెప్పండి? నా ఉద్దేశము, ఒకటి జరిగినది, అదే ప్రతి ఒక్కరు చెబుతున్నారు.

**డా. ఆంటోని ఫ్లూ:** ఇవి దుఃఖముతో కూడిన దర్శనములు మరియు వారు చెబుతున్న విషయాలలోని వాటిలో మిగిలిన వారు చూచినవి ఏదియో లేవు.

**డా. గేరి హెబెర్మాస్:** నా ఉదేశములో టోనీ ఎక్కువ పేడి నీటిలో మునిగిపోయారనుకుంటా. మొదటి విషయము, అతనిదగ్గర ఏవిధమైన సందేహములకు తావివ్వనటువంటి కాళీ సమాధి ఉంది. రెండవది, నేనింతక మునుపు చెప్పిన అరడజను కారణాలను నిరూపించలేని శిష్యులందరికీ కలిగినదంటున్న భ్రాంతి కనబడుతుంది: ఒకే భ్రాంతి సమూహమంతటికీ కలుగదు; వారందరూ ఒకే మనస్సు కలిగియుండరు. మీదగ్గర భిన్న సమయాలలో, స్థలాలలో , ప్రజలు, వ్యక్తులు భిన్న విషయాలు చేస్తుంటారు. కాళీ సమాధి, ఇది జీవితాలను మార్చలేదు. యాకోబు, పౌలు. అన్ని కారణములకు.

**డా. ఆంటోని ఫ్లూ:** లేదు. నేనిక్కడ చెప్పాలనుకున్న దేమంటే పౌలు ఇక్కడ అస్సలు చూసిందేమిటి. పునరుధానుడైన క్రీస్తును చూచాననుటలో ఆయన ఉద్దేశమేమిటి. పునరుత్థానుడైన క్రీస్తును గురించి కాని లేక మరేవిషయమయిననో పౌలుకు తప్పా మరెవరికి కనబడనివి ఏమిటి.

**డా. గేరి హెబెర్మాస్:** ప్రతి విమర్శకుడు పునరుతానుడైన యేసును శిష్యులు చూచారని విశ్వసిస్తున్నారు. శిష్యులు తాము పునరుత్తానుడైన యేసును చూశామనుకుంటే, మిగిలినవేవీ సరిపోవనుకుని మనమంకుంటునప్పుడు భ్రాంతి అనుకొనుటకు కూడా కుదరదు. మనకు తెలిసినదంతా ఒక అద్భుత సంఘటన జరిగింది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** క్రైస్తవ విశ్వాసము క్రీస్తు పునరుతానము పైనే ఆధారపడి స్థిరపర్చబడినది. క్రీస్తు మృతులలోనుండి లేచినట్లైతే అప్పుడు క్రైస్తవ విశ్వాసము నిజమైనది. పునరుతానము లేకుంటే క్రైస్తవ విశ్వాసము అబద్ధమైనది. అపోస్తలుడైన పౌలు సహితము "క్రీస్తు లేపబడియుండనియెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే. మీరింకను మీ పాపములలోనే యున్నారు." అంటున్నాడు. ద జాన్ ఆంకర్ బర్గ్ షో కార్యక్రమములోని ఈ ప్రాముఖ్యమైన చర్చకు ఆహ్వానిస్తున్నాము.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం! మీరు వచ్చినందుకు సంతోషిస్తున్నాము. నేటి మన అతిధులు ప్రపంచములోనే ప్రఖ్యాత తత్వవేత్తలు మరియు వారు ప్రాముఖ్యమైన విషయాన్ని వారు చర్చించనున్నారు, యేసు మరణమును జయించి లేచినాడా? ఈ మొదటి కార్యక్రమంలో నేను వారిని గురించి మీరు పూర్తిగా అర్థము చేసుకొనుటకు వారెవరో మీకు వివరిస్తాను. మన మొదటి అతిధి డా. ఆంటోని ఫ్లూ, ఇయ్యనే ప్రపంచత మంతటిలోని తాత్విక నాస్తికుడయుంటా దనుకుంటున్నాను. రీడింగ్ ఇన్ ఇంగ్లాండ్ విశ్వవిద్యాలయంలో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. మరియు అబెర్డీన్ విశ్వవిద్యాలయం కింగ్స్ కళాశాలలో క్రైస్ట్ చర్చ్ లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయములో తత్వ శాస్త్రమును నిత్యమూ బోధించు ఉపాద్యాయుడు; ఇక ప్రపంచవ్యాప్తముగా 12 విశ్వవిద్యాలయాలలోను ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయపు సెంట్. జాన్ కళాశాలలో M.A. పట్టాను తీసుకున్నారు, మరియు కీలే విశ్వవిద్యాలయము నుండి సాహిత్యములో డాక్టరు పట్టాను తీసుకున్నారు. ఆయన 23 పుస్తకాలను వ్రాసారు, 12 పుస్తకాలకు సంపాదకులుగా ఉన్నారు, ప్రముఖ వార్తా పత్రికలలో 72 మించి వ్యాసములను వ్రాసియున్నారు. ఇవన్నియూ ఆయనను గురించిన వాటిలో ఒక భాగము. మీరు తత్వ శాస్త్రపు ఎన్సైక్లోపెడియాను చూస్తే, ఆశ్చర్య కార్యములను గురించిన వ్యాసము వ్రాసినది డా. ఫ్లూ ఎందుకనగా నేటి ప్రపంచములో అందరిచేత అంగీకరించబడిన గొప్ప పండితుడు ఇతడే.

మా రెండవ అతిధి డా. గేరి హెబెర్మస్. ఈయన వర్జీనియా, లించ్ బర్గ్ లోని లిబర్టీ విశ్వవిద్యాలయములో తత్వ శాత్రము మరియు వేదాంత శాత్ర విభాగమునకు అధ్యక్షుడు. గేరి గారు ఇంగ్లాడుకు చెందిన ఆక్స్ఫర్డ్ లోని ఇమ్మానుయేలు కళాశాలలో డాక్టర్ అఫ్ డివినిటి పట్టాను తీసుకున్నారు; మరియు మిచిగాను రాష్ట్ర విశ్వవిద్యాలయములో Ph. D. పూర్తిచేశారు. ఆయన 21 పుస్తకాలను వ్రాసారు మరియు ప్రముఖ వార్తా పత్రికలలో 110 వ్యాసాలూ వ్రాసారు. ఈ ఇద్దరు ప్రముఖులు ఇక్కడ ఉండుట నాకెంతో సంతోషము. మనమందరము గొప్ప సంభాషణలో పాల్గొననున్నాము.

డా. హెబెర్మాస్, నా ఉద్దేశములో ఇప్పుడు ఈ కార్యక్రమును చూస్తున్న వారందరు, మేము యేసు నిజముగా మరణమును జయించి లేచాడనేది మాట్లాడుతున్నామంటే వారంటున్నారు, "ఊరుకొండి! నా ఉద్దేశము, చరిత్రలో కొన్ని రుజువులు సాక్ష్యములు ఉన్నవంటున్నారా?" ప్రతి ఆరు లేక ఎనిమిది నెలలకు ఒకసారి వచ్చే న్యూస్ వీక్ మరియు టైం పత్రికలను మీరు గమనిస్తే, మరొకటి కూడా ఉన్నది "యేసు దర్శనములు"; ఈ పుస్తకాలలో మీకు కావలసిన విషయాలన్నీ ఉంటాయి మరియు "పునరుతానము గురించిన రుజువులు బహు అరుదని" వారు చెబుతున్నారు. ఇప్పుడు, అటువంటి సమయములో మీరు చారిత్రక యేసు అనే పుస్తకాన్ని వ్రాసి, మీరు మిచిగాను రాష్ట్రములో మీ Ph. D కోసం అధ్యయనము చేస్తున్నప్పుడు సందేహాత్మకులుగా ఉన్నారనే విషయాన్ని తెలియచేసారు. మరియు ఆ సాక్ష్యాలు మిమ్మును విశ్వసించినట్లు చేసినవాని ఒప్పుకున్నారు. మరియు 12 చారిత్రక సాక్ష్యములు విమర్శక పండితులచేత కూడా అంగీకరించ బడినవాని తెలియచేసారు. ఆ విషయాలతో నేటి మన ఈ శీర్షికను ప్రారంభించమంటున్నాను

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, జాన్, వాటిలోని కొన్ని ముఖ్యాంశములు ఏమంటే. నేడు సహజముగా ఆలోచిస్తే ప్రతి ఒక్కరు యేసు సిలువలో మరణించాడని అనుకుంటున్నారు. నా ఉద్దేశము, జాన్ క్రొస్సాన్ మరియు జీసస్ సెమినరీకి చెందిన మిగిలిన వారుకూడా పురాతన ప్రపంచములో ఇది అందరికీ తెలిసిన సత్యమంటున్నారు. ఆయన సమాధి చేయబడినాడు. మరొకటి, ఈ సన్నివేశము కొందరు నిరుత్సాహులైన శిష్యులను ప్రభావితము చేసింది. ఇప్పుడు, ఇక సమాధి కాలీగా ఉన్నదన్న సత్యాన్ని అనేక పండితులు అంగీకరించినా మిగిలిన వారు దాని నంగీకరించుటలేదు. అయితే అన్నిటికీ మించిన ముఖ్యాయమైన రుజువేమంటే శిష్యులు తమ అనుభవాలనే పునరుతానుడైన యేసు దర్శనములుగా విశ్వసిస్తున్నారు. వాటి ఫలితముగా మార్పుచెందినారు. పునరుతానము వారి బోధనలోని కేంద్రంశము. వారు యెరూషలేములో బోధించారు. సంఘము స్థాపించబడినది. ఇక్కడ మునుపు సందేహాత్మకులైన యాకోబు మరియు పౌలు అనే ఇద్దరు ఉన్నారు- ఒకడు బంధువైన సందేహకుడు మరొకరు బయటివాడు సంఘమును హింసించిన సందేహకుడు- వారు కూడా తమ అనుభవములు పునరుతానుడైన యేసుకు చెందినవని విశ్వసించుటతో క్రీస్తును అంగీకరించారు.

మరొక విషయము, నేడు నాకు యెడమవైపున దూరముగా ఉన్న ఎందరో పండితులు కూడా చారిత్రక యేసు ఉద్యమంలో ఉండి ఇలాంటి రుజువులకు చెందినా పట్టికను కలిగియున్నారు వాటినే వారి సందేహములను నివృత్తిచేయు పునాదిగా చూపించవచ్చును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు టోనీ మీరు హెబెర్మన్ రుజువులను గురించి ఏమనుకుంటావు?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, ఆ రుజువులను నేను వ్యతిరేకించనుకాని నేనేమంటానంటే, అవును, కాని రుజువులు అనేక రీతులలో పూర్తిగా రుజువుచేస్తున్నట్లు అనిపించుటలేదు. మొదటిగా, ఎవ్వరినీ సిలువ మరణము దాని తరువాత జరిగిన సంగతులు కశ్చితముగా ఏ సంవత్సరములో జరిగినవో తెలియదు. ఇక మరొక ఆసక్తికర అంశము ఎవ్వరినీ జన్మ దినము తెలియక పోవుట... మంచిది, ఈలాగున ముఖ్యమైన వ్యక్తులలో అనేకులా జన్మ దినములు ఎవ్వరికీ తెలియదు. మరొక లోటు, వ్రాయబడిన ప్రతుల ఆధారమైన మన రుజువులన్నియూ విశ్వసించిన క్రైస్తవుల చేత వ్రాయబడినవే, వారిలో ఒక్కరుకూడా ప్రత్యేక్ష సాక్షులు కాదు, మరియు వారెందుకు యేసును అంగీకరించలేదు మరియు భూకంపము మరియు మిగిలిన గొప్ప అద్భుతములు నిజముగా జరిగినవా లేదా అని తెలియచేయుటకు యెరూషలేములోని మరెవ్వరి సాక్ష్యము లేదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** వాటి గురించి మీరేమనుకుంటున్నారు గేరి?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, ఇప్పుడు, ప్రాధమిక క్రైస్తవులలో ఒక్కరునూ ప్రత్యేక్ష సాక్షులుకారని అనుటలో మీ ఉద్దేశము వారిలో పౌలును చేర్చలేదనుకుంటాను, అవునా?

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, నిజమే, అవును. నేను సువార్తికుల గురించి చెబుతున్నాను.

**డా. గేరి హెబెర్మాస్:** అవును. కాని మనము చెబుతున్న పౌలు కశ్చితమైన ప్రత్యేక్ష సాక్షి.

**డా. ఆంటోని ఫ్లూ:** కశ్చితముగా.

**డా. గేరి హెబెర్మాస్:** పౌలు పుస్తకాలలో అన్నిటినీ కశ్చితమైన రుజువులనుకుంటున్నారా.

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, అవును. కాని నిజముగా ఆలోచిస్తే అప్పుడతడు యెరూషలేములో లేడు.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, నిజముగా అవి జెరిగిన వెనువెంటనే, స్తెఫనును రాళ్లతో కొట్టినప్పుడు అతడక్కడే ఉన్నాడు. అయితే బైబిలుకు వెలుపటి రుజువులను నేను అంగీకరించను. ప్రతీవాటికి బైబిలుకు వెలుపల అనేక రుజువులు కలవనుకుంటున్నాను. నేనిచ్చిన పట్టిక లోని రుజువులన్నిటికీ, ప్రతిదానికి శిష్యుల నిరుత్సాహమును మినహాయించి ఎందుకంటే అది మానసిక సంబంధమైన విషయము, దానిని మినాహాయించి అన్నిటినీ పౌలు పత్రికలలో నుండే రుజువుచేయవచ్చును కుంటున్నాను. అయితే వాటిలో అధిక శాతము బైబిలుకు వెలుపటి సాహిత్యములలోనూ మనము చూడవచ్చు ననుకుంటున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మాకొక ఉదాహరణ ఇవ్వండి. వాటిలో కొన్నిటిని మాకు చూపించండి.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, 1 కొరింథీ 15, ఏమాత్రమూ, సందేహములేకుండా రుజువులన్నిటిలోకి కేంద్ర అంశమనవచ్చును. మరియు అది ఇటు కుడి వైపునుండి అటు ఎడమవైపు వరకు. నా ఉద్దేశము, బహు తీక్షణుడైన పండితుడు చేసిన అధ్యయనమనుకుంటాను, టోనీ కి ఎడమవైపునున్న వాడనుకుంటాను, చెప్పాడు, "హెబెర్మాస్ కు చెప్పుకోడానికి 1 కొరింథీ 15 తప్ప మరొకటి లేదు అన్నాడు". మరియు మీరలా చెప్పి పునరుత్థానము జరగలేదనలేరు ఎందుకంటే 1 కొరింథీ 15 అద్భుతమైన రుజువు, పౌలు చేత వ్రాయబడినది, అది కూడా ప్రారంభములోనే క్రీ. శ. 50-57 మధ్య వ్రాయబడింది. మరింత ముఖ్యముగా 1 కొరింథీ 15:3 లో, అతడు తాను అందుకున్న ఉపదేశమును ఇతరులకు అప్పగించానంటున్నాడు. మరియు అక్కడి విషయాలు.... ఆ మాటలు, మరొక మాట, "ఇవ్వబడుట మరియు అందుకొనుట" అనేమాటలు "ఆచారమును ఇతరులకు అందించుటను" తెలియచేస్తున్నవి. మీరు వాటిని సరిగా విభజించగలిగితే ఈ సమాచారమును పౌలు యెరూషలేములో పేతురు యాకోబు దగ్గర పొందుకున్నాడు. ఇప్పుడు మరొకటి, పౌలు స్వకీయ మాటలలో నుండే గలతీయులకు 1:18 వ్రాయబడినది గమనిస్తే ఈ పరిశోధన క్రమములో తాను కొంత పాత్రా పోషించినట్లుగా ఉంటుంది, మరియు దాని తర్వాత మరియు ముందున్న సందర్భము సువార్తను పోలియున్నది. దీనిని బట్టి పౌలు సిలువ మరణము తర్వాత ఒకటి - ఒకటిన్నర సంవత్సరములోపే రక్షించబడి యుంటాడు; విమర్శకులు చెప్పే తారీకదే. మూడు సంవత్సరాల తర్వాత యెరూషలేముకు వెళుతున్నాడు. అంటే క్రీ. శ 35 అనుకోవచ్చు. మనము సిలువ మరణము క్రీ. శ. 30 జరిగిందనుకుంటే క్రీ. శ. 35 లో ఐదు సంవత్సరాల తర్వాత పేతురు యాకోబుల దగ్గరనుండి ఈ సంచారము వచ్చియుండవచ్చు. కనుక పురాతన చరిత్ర వలన ఇది చాలా ప్రాథమిక విషయమైయుండవచ్చు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** పేతురు తనకు చెప్పెనని పౌలు వ్రాసిన ముఖ్యమైన విషయమేమిటి?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, పౌలు 1 కొరింథీ 15 లో కనబడినట్లు చెబుతున్న విషయములు యాకోబు మరియు పేతురులు చెప్పినట్లుగా ఉన్నది. మరొక ముఖ్యమైన విషయము, పౌలుతో పాటుగా, పేతురు మరియు యాకోబు పేరులు మాత్రమే పౌలు 1 కొరింథీ 15 లో వ్రాసిన జాబితాలో ఉన్నది, కనుక చాలా చిన్న సమూహమే ఉన్నది. మరియు పురాతన చరిత్రను గమనిస్తే, ఒక జర్మనీ విమర్శక చరిత్రకారుడనుకుంటా, హన్స్ వోన్ క్యాంపెన్హౌసెన్, 1 కొరింథీ 15:3 గురించి చెబుతూ పురాతన వ్రాతలను గురించిన పూర్తి ఆధారముగా చెప్పడానికి అవసరమైన వాక్య భాగమని అంటున్నాడు. కనుక యెడమ వైపున ఇతడు దూరముగా ఉన్నాడనుకుంటాను. కనుక, నా ఉద్దేశము, టోనీ పౌలు చెప్పినది నమ్మడని నాకు తెలుసు, కాని ఇది మనకు అతి పురాతన సమయమునుండే లభించింది మరియు ఇది చాలా చాలా ముఖ్యమైనదని నా ఉద్దేశము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** టోనీ, పౌలు గారు ఈ ప్రత్యేక్ష సాక్ష్యములుగా చెబుతున్న వాటిని గురించి మీరేమంటారు?

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, తన తోటివారితో జరిగిన ఒకవిషయాన్ని చెబుతున్నాడనుటలో పెద్ద అనుమానమేమీ లేదు. కాని ఆయనిక్కడ చెబుతున్న దేమంటే ఆయన వారిని కలుస్తున్నాడు.... లేక ఆయన పునరుతానుడైన క్రీస్తును చూచానని అనుకుంటున్నాడు. కాని ఆయన తోటివారు ఏమియూ చూడలేదు, అవును కదా? వారు స్వరమైనా విన్నారా అనే అనుమానము ఉన్నది.

**డా. గేరి హెబెర్మాస్:** మొదటిగా, పౌలు తో నున్న ఆతని తోటివారు ఆయన చూచినది చూడలేదని విషయము స్పష్టమౌతుంది, ఇది అపోస్తలుల కార్యములలోనే ఉన్నది; దానిని పౌలు దగ్గర మనము చూడము. కనుక, మీరు అపోస్తలుల కార్యముల గంధముతో ఏకీభవిస్తారనుకుంటానుఇది ఆ పుస్తకంలోని మరిన్ని విషయాలను ఉపయోగించుకొనులాగున చేస్తుంది. కాని నా మరొక విషయము నేను మీతో అంగీకరించుట లేదు. పౌలు యేసు తనకు బౌతికంగా కనిపించాడని అనుకుంటున్నాడు మీరు చూడాలనుకుంటే పౌలు స్వీయ వ్రాతలోనే ఇది చూపించడానికి ఇష్టపడుతున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. మనమెక్కడ కొంత విరామము తీసుకుని తిరిగి రానున్నాము. మనము చర్చిస్తున్న అంశము "యేసు నిజముగా మరణము జయించి లేచినాడా?" మరియు మనము అపోస్తలుడైన పౌలు గురించి మరియు అతనికి యాకోబు మరియు పేతురు దగ్గరనుండి లభించిన సమాచారము మరియు ఎట్టి పునరుత్తానము జరిగినదనే అంశమలను మాట్లాడుకుంటున్నాము. ఇది ఆత్మీయమైనదా? లేక భౌతిక మైనదా? ఇదేమైనా ఊహాయా? లేక మరేదైనా? మేము తిరిగివచ్చి వీటన్నిటినీ వివరించనున్నాము.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మేము వచ్చేసాము, మరియు మనము ఇద్దరు గొప్ప అతిదులతో మాట్లాడుతున్నాము: డా. ఆంటోని ఫ్లూ, ప్రపంచములోని అనేకులచేత గొప్ప తత్వ వేత్తగా గుర్తించబడినాడు, మరియు డా. గేరి హెబెర్మాస్, ప్రఖ్యాత తత్వవేత్త మరియు చరిత్రకారుడు, యేసు పునరుతానమును గురించిన రుజువులను వివరించుటలో ప్రముఖుడని అనేకులచే గుర్తించబడినాడు.

ఇప్పుడు, విమార్శక పండితులందరూ అంగీకరించే 12 రుజువులు, వీటిని అంగీకరించింది సువార్తికులు కాదు, అక్కడ ఉన్న విమర్శక పండితులు అంగీకరించే విషయాలలో ప్రాముఖ్యత ఏమిటి. వీటిని ఆలోచించండి. మొదటిగా, ఈ విషయాలను వారెందుకు అంగీకరిస్తున్నారు?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, వారు వీటిని అంగీకరించుటకు కారణము వాటి పునాది గట్టిగా ఉండుటను కుంటున్నాను. నేడు పౌలు అందరిచే అంగీకరించ బడుతున్నాడు, టోనీ ఇక్కడ చెప్పినట్లుగానే. ఈ పట్టికలో విషయములన్ని పౌలు పత్రికలలో నుండే మనము రుజువుచేయవచ్చును. మరియు ప్రతి ఒక్కరు సువార్తలలోనుండి అపోస్తలుల కార్యములలోనుండి కొన్నిటిని మనము గమనించవచ్చని అనుకుంటున్నారు. కనుక, ఇది మంచి

రుజువని భావిస్తున్నాను. ఇప్పుడు కేవలము పన్నెండే ఎందుకు? ఇవి నేను గమనించిన విషయాలుగా చారిత్రక యేసు అనే పుస్తకంలో వ్రాసాను. మిగిలిన వారికి కొన్ని ఎక్కువ లేక తక్కువ విషయాలు ఉండవచ్చు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మరియు, ప్రజలు ప్రశ్నిస్తున్నప్పుడు, గేరి, నీ పొస్తకములో నుండి నేనర్థము చేసుకున్నది, ఈ పన్నెండు అంశములకు, చరిత్రలో నుండి అవసరమైనన్ని రుజువులు బలపర్చుచున్నవి. మనము వాటిని ఇక్కడ చూడనున్నాము.

**డా. గేరి హెబెర్మాస్:** వాటిలో ఏదైనా ఒకదానిని మనము చూడవచ్చును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు, టోనీ, ఈ 12 రుజువులు పండితులచే అంగీకరించబడినవని మీరు ఏకీభవిస్తారు.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, ఇప్పుడు, ప్రశ్నేమిటంటే, మనదగ్గరీ రుజువులున్నవి, ఇప్పుడు వాటినుండి చివరకు మనమే విషయాన్ని చెప్పవచ్చు? టోనీ, వాటినుండి మీరు నేర్చుకున్న దేమిటి?

**డా. ఆంటోని ఫ్లూ:** వీటిలో నుండే, పౌలు వ్రాతలు మినహాయించి, ఏవిధమైన ఆసక్తికర విషయము, లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కనుక నిజమేమంటే, వాటిలో ఒకటి, నాకు సరిగా గుర్తుంటే: "శిష్యులు తమకు కలిగిన అనుభవములను నిజముగా పునరుతానుడైన యేసు ప్రత్యక్షతలని విశ్వసిస్తున్నారు". మంచిది, కశ్చితంగా, మీరు వాటిని సహజసిద్ధముగా చూస్తున్నారు. కనుక మీ సిద్ధాంతమేమిటో చెప్పండి, అదెలా జరిగియుంటుంది? నా ఉద్దేశము, ఏదో జరిగినదనే అందరూ చెబుతున్నారు.

**డా. ఆంటోని ఫ్లూ:** ఓహ్, అవును. ఇది దుఃఖమునకు సంబంధించిన దర్శనములని నా గట్టి నమ్మకము. సహజముగా, ఇలా జరగటం చాలా సహజము. సహజముగా తమ భర్తనో, భార్యనో లేక సమీప బంధువునో కోల్పోయినవారు బాధలో మునిగిపోయి అకస్మాత్తుగా వారు తమ ఇంటి చూట్టునో లేక ఇంకెక్కడో అటువంటి వారే కనబడినట్లుగా అనుకుంటుంటారు. అవి దుఃఖము వలన కలిగిన దర్శనములని మరియు అటువంటి వాటిని ఇతరులు చూడటమనేది జరగవోవచ్చని నేననుకుంటాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మీరు జాక్ కెంటుగారు వ్రాసిన ద సైకోలాజికల్ ఒరిజన్స్ ఆఫ్ ద రిజరక్షన్ మిత్ పై మీ అభిప్రాయమును వ్రాసారు. అవునా? మరియు అదేమిటంటే, నా ఉద్దేశము, ఫ్రీ ఇంక్వైరీ వార్తా పత్రికా లేక మిగిలిన కొన్నిటిలో ఇవి వివరించబడినవి లేక వివరించబడుతున్నవి.

**డా. ఆంటోని ఫ్లూ:** అవును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సంశిప్తముగా, ఆయనిక్కడ చెప్పేదేమంటే శిష్యులకు కలిగిన అనుభవములను గురించి ఈయన ఆపాదించిన విషయాలకు రెండు కారణములున్నవి: శిష్యులకేమో దుఃఖముతోటి కలిగిన భ్రాంతి మరియు పౌలుకు మారుమనస్సు అపోహ. మీరు వాటితో ఏకీభవిస్తారా?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, మతి భ్రమించిన మారుమనస్సు గురించి నాకు తెలియదు, కాని స్పష్టముగా ఇది విలియమ్ జేమ్స్ వ్రాసిన వెరైటీ ఆఫ్ రిలీజియస్ ఎక్సపీరియన్సు లో ఉన్నట్లుగా ఉంటుంది. ఈ ఆశ్చర్యకరమైన మతపరమైన మారుమనస్సులలో ఏమి జరుగుతుంటుంది? ఒక మతమునుండి మార్పు అనేది చాలా నెమ్మదిగా లేక మరొక విధముగా జరుగుతుంటుంది. కాని అటువంటి వాటిలో అనేక సంగతులు ఆ విలియమ్ జేమ్స్ గారి రచనలలో కనబడుతుంటాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇప్పుడు, ఇదెందుకంత ముఖ్యమైనదో నన్ను వివరించనివ్వండి. పదిహేను సంవత్సరాల క్రితము మీరిద్దరికీ మంచి వాగ్వాదము జరిగినది. ఇప్పుడు, ఇక్కడివారిలో అనేకులు దానిని చూడలేదు. ఆ విషయాలను నేను పుస్తకములో చదవాలి, కాని అది అద్భుతమైన వాగ్వాదము. కాని జాక్ కెంట్, దానిపై సమీక్ష వ్రాసిన వ్యక్తిగా చెబుతున్నాడు, "హెబెర్మాస్ చెప్పిన డజను రుజువులన్నియూ గొప్ప సంగతులు. ఇక్కడ సమస్యేమంటే ఆ రుజువులను వివరించడానికి ఫ్లూ దగ్గరే సిద్ధాంతము లేనందుకు ఓడిపోయినాడు". ఇప్పుడు, మీరు ఏకీభవించాలనుకున్న సిద్ధాంత మిదేనా?

**డా. ఆంటోని ఫ్లూ:** అవును. గడిచిన 15 ఏండ్లలో నేను నేర్చుకున్నదిదే. దీనితో పాటుగా మరికొన్ని విషయాలలో నేను నేర్చుకున్నాను, కాని ఇది వాటికి సరిపోయే అంశము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. ఇప్పుడు గేరి, నిజమేమంటే, "భ్రాంతి" చాలాకాలము ఇక్కడ కొనసాగింది కాని ఇది ఒక ప్రత్యేకమైన స్థలముకు చెందిన భ్రాంతి. శిష్యులకు దుఃఖముతో కూడిన భ్రాంతి కలిగినదన్నాము. ఇదేమిటో మీరు కొంచం వివరిస్తారా. మతి భ్రమించిన మారుమనస్సుగా అపోస్తలుడైన పౌలు గురించి అంటున్నారు. అది సరైనదేనా?

**డా. గేరి హెబెర్మాస్:** ఇదంత దగ్గరగా ఉన్నట్లు అనిపించుట లేదు. వాటిని వెనుక నుండి వివరించనివ్వండి. పౌలుతో ప్రారంబించనివ్వండి. ఈ పుస్తకములో జాక్ కెంట్ పౌలునకు కలిగినది మారుమనస్సు మాత భ్రమగా పిలుస్తున్నాడు. కాని ఆయన చెప్పని అంశమేమంటే, నా ఉద్దేశములో, ఇది చాలా సులభమైన విధానము ఎందుకంటే అనేకులకు ఈ మారుమనస్సు మతి బ్రమనమంటే ఏమిటో తెలియదు, దీనినాయన DSM3 అంటున్నాడు ఇది సాదారణముగా మానసిక రుగ్మతల చికిత్సలో వాడే విధానము.

పౌలు దమస్కునకు వెల్లుమార్గములో మారుమనస్సు మతి భ్రమకు లోనైట్లైతే, అనేక సమస్యలు ఈ క్రమములో మనకెదురౌతాయి. దీనిని అతడు వివరించుటలేదు. మొదటిది, చికిత్స రచనలలో భ్రాంతికి సంబందించిన పాదములేవీ

కనిపించవు. ఇది కేవలము అతివేగముగా మనస్సు చెలించుటకు సంబందించిన స్థితి. ఇది కొంతకాలముండి, తరువాత పోతుంది. కనుక, మారుమనస్సు మతి భ్రమ దీనిని జరిగించదు. ఒక విమర్శకునికి కూడా. నీకు కశ్చితంగా మారుమనస్సు మతి భ్రమ కలగాలి, అది కూడా కెంట్ పుస్తకములో నుండే, మరియు మీకు వినికిడి చెందిన భ్రాంతి కూడా కలిగియుండాలి; మీకు దృశ్య సంబంధిత భ్రాంతి కలిగియుండాలి; ఇక చివరిగా, పౌలు పూర్తిగా పిచ్చివాడై యుండాలి, దీనిని ఎక్కువగా మెసయ్య భ్రాంతి అంటుంటారు, ఎందుకంటే తరువాత పౌలు బయటకు వెళ్లి, "దేవుడు నాతో మాట్లాడి మీకిది చెప్పమన్నాడు" అంటున్నాడు. కనుక, ఒకే సమయములో నాలుగు విషయాలు జరగాలి: మారుమనస్సు మతి భ్రమ, భిన్న రకములు భ్రాంతులు, ఒకసారి మెస్సియ్య భ్రాంతి కలిగి వెంటనే అతనిని భ్రాంతి విడిచిపెట్టివేయాలి ఎందుకంటే తరువాతెక్కడా దీనిని మనము చూడము.

ఈ మారుమనస్సు మతి భ్రమ గురించి ఇద్దరు మానసికరుగ్మతల విద్యులైన కప్లాన్ మరొకరి సుప్రసిద్ధ వ్రాతలలోనుండి వివరించనివ్వండి - దీనిలోని సత్యాన్ని గమనించి ఇది పౌలుకు సరిపోతుందేమో గమినించండి- ఈ ఐదింటిలో ఒకటై యుండవచ్చు స్త్రీలకు జరుగుతుంది, ఎక్కువగా పెద్దలకే జరుగుతుంది. పేదరికములోని వారికెక్కువగా జరుగుతుంటుంది. జ్ఞానము తక్కువగా ఉన్నవారికి మరియు యుద్ధములో నున్న సైనికులకు జరుగుతుంటుంది. ఇవే ముఖ్యమైన ఐదు పరిస్థితులు. వీటిలో ఒక్కటికూడా పౌలుకు సరిపోదు.

కనుక, మీకీ ఐదు సమస్యలు ఉన్నవని మీరంటే, వాటితో పాటుగా అతనికి మతిభ్రమ ఉండాలి, రెండు భ్రాంతి, మెస్సయ్య భ్రాంతి కలగాలి - మరియు ఇక్కడ మరొకటి కలుపుదాము, పౌలులో యూదా మతమునుండి క్రైస్తవ విశ్వాసములోనికి మారాలనే ఆలోచన చిన్న నలుసంతయిననూ లేదు- మీకిక్కడ గొప్ప సమస్యగా ఉందనుకుంటాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** దుఃఖముతో కలుగు భ్రాంతిని గమనిద్దాము. దీని గురించిన సంగతేమిటి?

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, సరే, దుఃఖముతోటి భ్రాంతి, జాక్ కెంట్ గారి ప్రకారము, శిష్యులకు మరియు యాకోబుకు ఇది కలిగింది. ఇక మరొక విషయము, ఇది రచనలలోనే ఉన్నట్లుగా మీరనుకోవాలని ఆయన భావిస్తున్నాడు. దుఃఖముతోటి భ్రాంతనేది ఎంతమాత్రమూ లేదు DSM4 లో. ఏమీలేదు.

ఇప్పుడు, టోనీ సరిగానే చెప్పాడనుకుందాము. ప్రజలు భ్రాంతిని కలిగియుంటారు, కాని M.O. సంగతేమిటి? దుఃఖముతో కూడిన భ్రాంతి ఒక్కరికే కలుగుతుంది. సహజముగా, భర్తను కోల్పోయిన ఒక వృద్ధులానే తీసుకుందాము. ఆమె గదిలో  రాత్రి సమయములో ఒంటరిగా ఉన్నది మరియు నేను పాస్టరుగా పనిచేసిన మందిరములో ఒకామె నాకు గుర్తొస్తుంది, ఆమె చెబుతుండేది, "డాడీ ఎక్కడ? డాడీ ఎక్కడ?" ఆమె ఇల్లంతా తిరుగుతో ఆ ఒక్కమాటే అడుగుతుండేది. ఆమె ఈ దుఃఖముతో కూడిన భ్రాంతికి సరిపోయే వ్యక్తిగా మనమనుకోవచ్చు.

కాని ఇక్కడ సమూహములోని ప్రజలు యేసును చూడటమనేది దీనిలోని సమస్య. అదే 1 కొరింథీ 15 లో మూడు సమూహముల ప్రజలున్నారు. వారు దుఃఖముతో ఉన్నారన్న సంగతి మనకు తెలుసు. భ్రాంతి అంటే ఏమంటే మీరేదయినా విషయాన్ని దృఢముగా నమ్ముతున్నప్పుడు దానికి సంబందించిన దృశ్యము కనబడుతుంది. పౌలు

సందర్భములో కూడా, అనేకులు ఆయనతో ఉన్నట్లుగా చెప్పబడుతుంది, వ్యక్తులు, స్థలాలు. అక్కడ స్త్రీ పురుషులు ఉన్నారు; ఇంటి లోపల వెలుపట; నడుచుట, కూర్చుండుట, నిలుచుండుట. అనేక విషయాలు చెప్పవచ్చు. మనకు కాలీ సమాధి కనబడుతున్నది.

మరొక విషయము, ఈ భ్రాంతిపై కొంత పరిశోధన చేసిన నా స్నేహితుడు ఒకరు ఉన్నారు. సాధారణనముగా గమనిస్తే,.... ఈ భ్రాంతి ఏవిధమైన, ఏవిధమైన మార్పును తీసుకు రాలేదని గమనించగలము. ఒకరిలా అన్నారు, "ఇప్పుడు, ఆగండి! మీ భర్తనిప్పుడు మీరు చూచుటలేదు". వారనవచ్చు, "ఓహ్, అవును, అవును. మీరు చెప్పేది నిజమే". వారికి తెలియకుండానే మాట్లాడుతుంటారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరే మనుకుంటారు, టోనీ?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, ఒక ప్రత్యేకమైన మానసిక పరమైన మార్పును గురించా, దానిని నేను పరిశీలించి వాటిపై జ్ఞానమును ఆర్జించాలనుకొనుట లేదు. పౌలు నిరుత్సాహపడటానికి అనేక కారణములున్నవని నేననుకుంటున్నాను. మనము గమనిస్తే, క్రైస్తవులను హింసించే పనిలో అతడు నిమగ్నమైనవాడు మరియు ఈ విషయములో ప్రజలకు కొన్ని సందర్భములలో మనస్సు మారిపోతుంటుంది.

**డా. గేరి హెబెర్మాస్:** దమస్కులో నున్న క్రైస్తవులను బంధించుటకు లేక చంపుటకు వెళ్లుచున్న పౌలు ఎలాగున మారుమనస్సు పొందాలనుకున్నాడని ఆయన వ్రాసిన పత్రికలలోనుండి ఏ సాక్ష్యములు లేకుండా మనము చెప్పగలము? ఆయన ఈ ప్రజల సమూహములలో దేనికిని సరిపోడు. అయితే నా పెద్ద సమస్యేమంటే ఆయనకు ఒకే సమయములో ఈ నాలుగు సమస్యలు కలగాలి: మారుమనస్సు భ్రాంతి, వినికిడి భ్రాంతి, దృశ్య సంబంధిత భ్రాంతి మరియు మెస్సయ్య భ్రాంతి ఎందుకనగా అతడు " దేవుడు నాతో మాట్లాడినాడు మరియు ప్రపంచములోని వారందరి కొరకై శుభవార్త నాదగ్గర కలదు" అంటున్నాడు. ఇది నాల్గవది. ఈ నాలుగు విషయాలు జరగటమనేది చాలా సమస్యాత్మకమైన సిద్ధాంతము. అయితే నా విషయమేమంటే, మిగిలిన అంశములు మారుమనస్సు భ్రాంతిగా చెబుతున్న DSM లో కలుగవు. కనుక ఒకే సమయములో నాలుగు విధములైన సమస్యలు కలగాలి మరియు ఒకే వ్యక్తికి ఆ అంశములన్ని ఒకేసారి ఆయన స్వీయ రచనలో కలుగుట చాలా అసాధ్యమని నా అభిప్రాయము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. తనదగ్గర ఉన్న సమాచారము లేక సాక్ష్యముల ఆధారముగా కెంట్ ఈ ఇట్టి ముగింపు తీసుకు రాగలిగాడు? ఎందుకంటే, అపోస్తలుడైన పౌలు దగ్గర మనకట్టి దృశ్యము కనిపించదు. ఇది మరింత పరికలితముగా అనిపించుటలేదా?

**డా. ఆంటోని ఫ్లూ:** మంచిది, అవును, ఇది అలానే అనిపిస్తుంది. క్రైస్తవ వేత్తర వ్రాతలలోనుండి అవసరమైనన్ని రుజువులు లేని కారణముచేత, అక్కడ కశ్చితముగా ఏమి జరిగినదనే విషయాన్ని దృఢముగా మనము చెప్పడానికి సాధ్యమౌతుందని మీరు భావించకూడదు. మనకు లభించిన విషయాల ఆధారముగా, సరే, వీటికే మనము

రుజువులను చూపించగలము. కాని ఇది అక్కడ జరిగిన అన్ని రుజువులకు వ్యతిరేకమైనదని గ్రహించాలి. సాధ్యమైనంతవరకు మనము చేయగలిగినదేమంటే అయితే మనకు లభించిన సాక్ష్యములను వారు చూచింది భౌతిక శరీరమని మరియు మరియు అక్కడ నున్న వారెవరికైనా ఇది కనిపిస్తుందని మరియు అప్పుడు కెమెరా కనిపెట్టి యుండియుంటే ఫోటో తీయగలిగేట్టుగా ఉన్నదని వివరించడానికి ప్రయత్నించమని ఇతరులకు సలహా ఇవ్వవచ్చును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది, మనము దానిని వివరించనున్నాము, కాని గేరి, మనమెప్పటివరకు ఈ కార్యక్రమములో చెప్పినదంతటినీ క్రూడీకరించుము. అప్పుడు నేను చేయదలచిన దేమంటే విషయముయొక్క మూలాంశమును పరిశీలించుట: మిగిలిన పురాతన చారిత్రక సమాచారమును గురించి టోనీ ఇక్కడ చెబుతున్న దేమిటి? దాని సంగతేమిటి? ఇక్కడ ప్రాముఖ్యముగా నాలుగు చారిత్రక రుజువులను మీరు పుస్తకములో వ్రాసారు వాటి నుండి ఇక్కడున్న సాక్ష్యాల ఆధారముగా వాటిలోనుండి 12 విషయాలను వెలికితీశారు: 129 భిన్న వాక్యములను 44 నుండి 49 భిన్న మూలములనుండి క్రోడీకరించారు. దానిని మనము చర్చించాలి. అయితే ఇప్పటికి దీనితో మేము ముగిస్తున్నాము.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, ఇప్పుడు మనముందు ఉన్నదేమంటే టోనీ జాక్ కెంట్ యొక్క వ్రాతలను తీసుకుని శిష్యులకు మరియు యాకోబుకు భ్రాంతి కలిగినదని, దుఃఖముతో కూడిన భ్రాంతి అని; మరియు పౌలునకు మారుమనస్సు మతి భ్రమ కలిగినదని చెబుతున్నాడు. అయితే సాక్ష్యాలు ఈ రెండు ఆలోచనలకు చాలా దూరముగా ఉన్నవి. టోనీ చెప్పేది నిజమే అయితే. ఇక్కడ అనేక విషయాలు మనకు తెలియుట లేదు, కాని సమస్యేమంటే, మనకు తెలిసిన విషయాలు సత్యాలకు చాలా దూరముగా కనబడుతున్నవి, నా ఉద్దేశములో, ప్రతి విషయములోనూ: మానసికరుగ్మతలు, మానసిక శాస్త్రము, చరిత్ర. మీరు చెప్పింది నిజమే అయితే, ఆ నాలుగు ముఖ్యమైన సత్యములను గురించి మనము తిరిగి చర్చించనున్నాము, మనము పునరుత్థానమునకు సమీపముగా ఉంటున్నామనుకుంటాను ఎందుకంటే ఆ పట్టికలో 12 విషయాలు వారు చూచినది యేసునే అనే విషయాన్ని చూపిస్తున్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మంచిది. మా కార్యక్రమాన్ని చూస్తూనే ఉండండి ఎందుకంటే వచ్చే కార్యక్రమములో పురాతన మూల విషయాలు నిరూపిస్తున్న నాలుగు ముఖ్య చారిత్రక రుజువులను చర్చించనై యున్నాము మారు తప్పక చూస్తారని భావిస్తున్నాను.


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, టన్నెస్సీ37414

మా వెబ్ సైట్: JAshow.org